


**అధ్యక్షులు**
**థామస్ ఎస్. మాన్‌సన్ చేత**

# ఇంటిలో ప్రేమ—
## మన ప్రవక్త నుండి సలహా

**దీవించబడిన కుటుంబ జీవితము**

"లోకములో అధికము ఎంత నిలకడలేనిదో మరియు కొన్నిసార్లు ఎంత సారము లేనిదో మనము ప్రయత్నించి చూచి, మరియు ఎక్కువ దూరము ప్రయాణించి తెలుసుకున్నప్పుడు, మనము లెక్కించగలదేనిపైనైనా—ఇల్లు, కుటుంబము మరియు ప్రియమైన వారి యొక్క విశ్వాసము వంటివాటిలో భాగముగా ఉండు విశేషావకాశము కొరకు మన కృతజ్ఞత పెరుగును. బాధ్యత ద్వారా, గౌరవము ద్వారా, చేర్చబడుట ద్వారా కలిసి బద్ధులుగా ఉండుట అనగా ఏమిటో మనము తెలుసుకున్నాము. కుటుంబ జీవితము యొక్క దీవించబడిన అనుబంధము యొక్క స్థానమును ఏదీ పూర్తిగా తీసుకొనలేదని మనము నేర్చుకున్నాము."[1]

**మన ప్రేమను పంచుట**

"మీ బిడ్డను పొగడుము మరియు కౌగలించుకొనుము; 'నేను నిన్ను ఎక్కువగా ప్రేమిస్తున్నాను; అని చెప్పుము ఎల్లప్పుడు మీ కృతజ్ఞతను తెలుపుము. ఒక సమస్య పరిష్కరించుట ఒక వ్యక్తి ప్రేమించబడుట కంటె ఎక్కువ ముఖ్యమైనదిగా చేయకుము. స్నేహితులు దూరముగా వెళతారు, పిల్లలు ఎదుగుతారు, ప్రియమైన వారు చనిపోతారు. వారు మన జీవితాలనుండి వెళ్లిపోయినప్పుడు, మరియు 'ఇలాగైతే మరియు అయితే మాత్రము' . . . అనే భావనలతో మనము విడవబడే వరకు, ఇతరులను ఎరుగకుండుట చాలా సులభమైనది.

"మనము జీవించుచున్నప్పుడు, జీవితాన్ని తీయని జ్ఞాపకంగా చేసుకుందాం, ఈ ప్రయాణములో ఆనందమును కనుగొందాం మరియు మన ప్రేమను స్నేహితులు మరియు కుటుంబముతో పంచుకుందాం. ఒకరోజు, మనలో ప్రతిఒక్కరికి రేపు అనేది తరుగుతుంది. అతి ముఖ్యమైన దానిని మనము వాయిదా వేయవద్దు."[2]

మన ప్రేమను చూపుట

"సహోదరులారా, మనము మన భార్యలను మర్యాదతో మరియు గౌరవముతో ఆదరిద్దాము. వారు మన నిత్య సహవాసులు. సహోదరిలారా, మీ భర్తలను గౌరవించుము. వారు ఒక మంచి మాటను వినవలసియున్నది. వారికి స్నేహపూర్వకమైన చిరునవ్వు అవసరము. వారికి నిజమైన ప్రేమ యొక్క వెచ్చని భావన అవసరము. . . .

"తల్లిదండ్రులైన మీకు, నేను చెప్పుచున్నాను, మీ పిల్లలకు ప్రేమను చూపుము. వారిని ఎలా ప్రేమించాలో మీకు తెలుసు, కాని అదేవిధంగా అది వారికి కూడా తెలియునట్లు నిశ్చయపరచుము. వారు చాలా ప్రశస్తమైనవారు. వారు తెలుసుకొనునట్లు చేయుము. ప్రతిరోజూ వారి అవసరాలను మీరు చూచినప్పుడు మరియు మాతాపితృత్వముతో అనివార్యంగా వచ్చు సవాళ్ళతో మీరు వ్యవహరించినప్పుడు సహాయము కొరకు మన పరలోక తండ్రికి ప్రార్థన

చేయుము. వారిని పెంచుటలో మీ స్వంత తెలివి కంటె మీకు ఎక్కువ అవసరము."[3]

### మన ప్రేమను వ్యక్తపరచుట

"తల్లిదండ్రులైన మీకు, మీ ప్రేమను మీ పిల్లలకు వ్యక్తపరచుము. లోకము యొక్క చెడులను వారు జయించగలుగునట్లు వారి కొరకు ప్రార్థించుము. వారు విశ్వాసము మరియు సాక్ష్యమునందు ఎదుగునట్లు ప్రార్థించుము. వారు మంచితనముగల జీవితాలను మరియు ఇతరులకు సేవ చేయు జీవితాలను వెదకునట్లు ప్రార్థించుము.

"పిల్లలారా, మీరు వారిని ప్రేమిస్తున్నారని మీ తల్లిదండ్రులకు తెలియనియ్యుము. వారు చేసినదంతా మరియు మీ కొరకు చేయుట కొనసాగిస్తున్న దానిని మీరెంతగా ప్రశంసిస్తున్నారో వారికి తెలియజేయుము."[4]

### ఏది అతి ముఖ్యమైనది

"ఏది అతి ముఖ్యమైనదో అది ఎల్లప్పుడు మన చుట్టూ ఉన్న జనులతో ముడిపడియుండును. తరచుగా మనము వారిని ఎంతగా ప్రేమిస్తున్నామో వారికి తెలుసని మనము ఊహిస్తాము. కాని మనము అలా ఎన్నడూ ఊహించరాదు; మనము వారికి తెలియజేయాలి. విలియమ్ షేక్స్పియర్ వ్రాసాడు, 'వారి ప్రేమను చూపించని వారు ప్రేమించరు.' మాట్లాడబడిన దయగల మాటలు లేక చూపబడిన అప్యాయతను మనము ఎన్నడూ విచారించము. బదులుగా, మనకు మిక్కిలి ప్రియమైన వారితో మన అనుబంధములనుండి అటువంటి విషయాలు విడువబడిన యెడల మనకు విచారములు కలుగుతాయి."[5]

### పరలోకమును దగ్గరగా తెచ్చుట

"మన కుటుంబములు మరియు గృహములు ప్రేమతో; ఒకరినొకరి కొరకు ప్రేమతో, సువార్త కొరకు ప్రేమ, మన పొరుగువారి కొరకు ప్రేమ, మరియు మన రక్షకుని కొరకు ప్రేమతో నింపబడునుగాక. ఫలితంగా, పరలోకము ఇక్కడ భూమిమీదకు కాస్త దగ్గరగును.

"మన గృహములను మన కుటుంబ సభ్యులు ఎప్పటికీ తిరిగి రావాలని కోరు పవిత్ర స్థానములుగా మనము చేయుదుముగాక."[6]

### కుటుంబాల కొరకు ఒక ప్రార్థన

"నేడు లోకములో కుటుంబ విభాగము ముట్టడి చేయబడుచున్నది, మరియు చాలాకాలముగా పరిశుద్ధమైనవిగా చూడబడిన అనేక విషయాలు ఎగతాళిచేయబడుచున్నవి, మా తండ్రీ, మేము ఎదుర్కొను సవాళ్ళకు సరిసమానముగా మమ్మలి చేయమని, సత్యము మరియు నీతి కొరకు బలముగా మేము నిలబడునట్లు చేయమని మిమ్మల్ని అడుగుచున్నాము. మా గృహాలు శాంతి, ప్రేమ మరియు ఆత్మీయతగల ఆశ్రయాలుగా ఉండును గాక."[7]

వివరణలు

1. "A Sanctuary from the World," *Worldwide Leadership Training Meeting,* Feb. 9, 2008, 29.
2. "Joy in the Journey" (Brigham Young University Women's Conference, May 2, 2008), http://ce.byu.edu/cw/womensconference/archive/transcripts.cfm.
3. "Abundantly Blessed," *Liahona,* May 2008, 112.
4. "Until We Meet Again," *Liahona,* May 2009, 113.
5. "Finding Joy in the Journey," *Liahona,* Nov. 2008, 86.
6. "లోకము నుండి ఒక పవిత్ర స్థానము," 30–31.
7. గిలా వేలీ ఆరిజోనా దేవాలయము కొరకు సమర్పణ ప్రార్థన, మే 23, 2010; "గిలా వేలీ ఆరిజోనా దేవాలయము: 'ఈ గృహమును మీరు పరిశుద్ధపరచండి,'" సంఘ వార్తాపత్రికలు, మే 29, 2010, 5.

---

### ఈ సందేశము నుండి బోధన

"మేధస్సుకు పదునుపెట్టు కార్యక్రమములో, బోధకుడు ఒక ప్రశ్న లేక సందర్భమును ఇచ్చును మరియు పరిష్కారములు లేక సూచనలను స్వేచ్ఛగా సూచించుటకు నేర్చుకొనువారికి తక్కువ సమయాన్నిచ్చును" (బోధన గొప్ప పిలుపు కాదు (1999), 160). కుటుంబముతో ఈ వ్యాసమును మీరు చదివినప్పుడు, వారిని ముగ్ధులను చేయు సలహా లేక ఉపాయముల కొరకు వినమని వారిని అడుగుము. తరువాత వారి గృహములో ప్రేమను వృద్ధి చేయు మార్గములను కుటుంబ సభ్యులు బాగా ఆలోచించవచ్చును. రాబోయే కుటుంబ గృహ సాయంకాలములో ఈ ఉపాయములను పునర్వీక్షించమని కుటుంబమును ఆహ్వానించుటకు ఆలోచించుము.

## యువత

## అమ్మ మమ్మల్ని కాపాడింది

**పాట్రిషియా అక్వియర్ చేత**

నాకు ఆరు సంవత్సరాలప్పుడు మా చెల్లి, నేను కలిసి మా అక్క యొక్క బాస్కెట్ బాల్ ఆటను చూస్తున్నాము. మా నాన్న వెళ్ళిపోయారు, అప్పుడు మేము ఆయనతో ఇంటికి వెళ్ళాలని నిర్ణయించాము, అందుచేత

వర్షములో మేము ఆయన వెనుక పరుగెత్తాము. మేము ఆయనను కనుగొనలేకపోయినప్పుడు, మా అమ్మతో ఇంటికి వెళ్ళటానికి మేము తిరిగి జిమ్ వద్దకు వెళ్ళాము, కాని మేము జిమ్‌లో ప్రవేశించేసరికి, భవనములో ప్రతిఒక్కరూ వెళ్ళిపోయారు.

ఎవరైనా రావాలని ప్రార్థన చేస్తూ, వర్షము నుండి బయటకు మా చెల్లి నేను వెళ్ళటానికి ప్రయత్నిస్తూ, ద్వారము వద్ద ఒకరినొకరు పట్టుకొని నిలబడుట నాకు గుర్తున్నది. తరువాత మా ఎరుపు వేన్ తలుపు గట్టిగా వేయగా వినుట నాకు గుర్తున్నది, మరియు ఆ శబ్దము వైపు మేము పరుగెత్తాము. అప్పుడు నాకు చాలా బాగా గుర్తున్న బాల్య జ్ఞాపకాలలో ఒకటి జరిగింది: మా అమ్మ మమ్మల్ని తన బాహువులతో చుట్టివేసింది "ఒక కోడి తన పిల్లలను తన రెక్కల క్రింద చేర్చుకొనునట్లు" (3 నీఫై 10:4). మా అమ్మ మమ్మల్ని విడిపించింది, మరియు ఆ క్షణమందు నేను భద్రముగా భావించనంతగా ఎన్నడూ భావించలేదు.

నాపై ఆమె ప్రభావమును నేను ఆలోచించినప్పుడు మా అమ్మ జీవితము రక్షకుని వైపు నన్ను సూచించింది మరియు "క్రుంగిన చేతులను పైకెత్తుటకు, మరియు బలహీనమైన మోకాళ్ళను బలపరచుట" (సి మరియు ని 81:35) అనగా అర్థమేమిటో నాకు చూపింది. ఆమెకు "(తన)స్వంత దానిని మించి" బలమునిచ్చిన" యేసు క్రీస్తుపై ఆధారపడింది. ("Lord, I Would Follow Thee," *Hymns,* no. 220).

## పిల్లలు

# సంతోషకరమైన గృహమును నిర్మించుట

అధ్యక్షులు మాన్‌సన్ మనము సంతోషకరమైన గృహమును నిర్మించగల విధానములు సూచించారు. సంతోషకరమైన గృహమును చేయుటకు మీరు, మీ కుటుంబము చేయగల విషయాలను కనుక్కోవటానికి ఈ వ్యాసములో వెదకుము..

మీరు చేయగల దేనినైనా మీరు కనుగొన్న ప్రతీసారి, దానిని వ్రాయుము. సంతోషకరమైన గృహమును నిర్మించగల కనీసము ఐదు విధానములను కనుగొనుము మరియు దానిలో మీ కుటుంబమున్నట్లు ఒక గృహోమును గీయుము.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. యు ఎస్ ఎ లో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/10. అనువాద ఆమోదము: 6/10. Translation of *First Presidency Message, August 2011.* ప్రథమ అధ్యక్షత్వ సందేశము, మార్చి 2011యొక్క అనువాదము. Telugu. 09768 421

# ఒక పరిశుద్ధ స్త్రీల సమాజము

ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము.

విశ్వాసము • కుటుంబము • ఉపశమనము

ఉపశమన సమాజము యొక్క రెండవ ప్రధాన అధ్యక్షురాలైన ఎలైజా ఆర్. స్నో బోధించారు: "అపొస్తలుడైన పౌలు పూర్వము పరిశుద్ధులైన స్త్రీల గురించి మాట్లాడాడు. పరిశుద్ధ స్త్రీగా ఉండుట మనలో ప్రతిఒక్కరి బాధ్యత. మనము పరిశుద్ధ స్త్రీలమైతే మనము ఉన్నతమైన లక్ష్యములను కలిగియుంటాము. మనము ముఖ్యమైన బాధ్యతలను నెరవేర్చటానికి పిలవబడ్డామని మనము భావిస్తాము. వాటినుండి ఎవరూ మినహాయింపు కాదు. ఏ సహోదరియూ ఒంటరిగా లేదు, మరియు ఆమె గోళము ఇరుకైనది కాదు కాని భూమి మీద ఆమె దేవుని రాజ్యమును స్థాపించుట వైపు చాలా ఎక్కువ చేయగలదు."[1]

సహోదరిలారా, మనము ఒంటరిగా లేము, మరియు మన గోళము ఇరుకైనది కాదు. ఉపశమన సమాజములో చైతన్యముగా ఉండు వరమును అంగీకరించుట ద్వారా మనము ప్రవక్త జోసఫ్ వివరించినట్లుగా "లోకము యొక్క చెడులనుండి ప్రత్యేకించబడి—శ్రేష్టమైన, సుగుణమైన, మరియు పరిశుద్ధమైన"[2] సమాజము యొక్క భాగము అవుతాము.

ఈ ఉపశమన సమాజము మన విశ్వాసమును బలపరచుటకు మరియు మనకు నాయకత్వము, సేవ మరియు బోధించు అవకాశములనిచ్చుట ద్వారా ఆత్మీయంగా ఎదుగుటకు మనకు సహాయపడును. మన సేవలో ఒక క్రొత్త పరిమాణము మన జీవితాలకు చేర్చబడును. మనము ఆత్మీయముగా ఎదుగుతాము, మరియు చేర్చబడుట, గుర్తింపు, మరియు స్వ-విలువ యొక్క మన భావన వృద్ధి చెందును. సువార్త ప్రణాళిక యొక్క యావత్తు ఉద్దేశ్యము మన పూర్తి సాధ్యతను సమీపించుటకు మనకు అవకాశమివ్వటమేనని మనము గ్రహిస్తాము.

దేవాలయ దీవెనలు పొందుటకు, మనము చేయు నిబంధనలను గౌరవించుటకు, మరియు సీయోను హేతువులో పూనుకొనుటకు మనల్ని సిద్ధపరచుటకు ఉపశమన సమాజము సహాయపడును. మన విశ్వాసము మరియు వ్యక్తిగత నీతి వృద్ధి చేయుటకు, కుటుంబాలను బలపరచుటకు, మరియు అవసరతలో ఉన్నవారిని వెదకి సహాయపడుటకు మనకు సహాయపడును.

ఉపశమన సమాజము యొక్క కార్యము పరిశుద్ధమైనది, మరియు పరిశుద్ధకార్యము చేయుట మనలో పరిశుద్ధతను కలిగించును.

**ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షత్వమందు మొదటి సలహాదారిణి, సిల్వియా హెచ్. ఆల్‌రెడ్.**

## *లేఖనముల నుండి*

నిర్గమకాండము 19:5; కీర్తనలు 24:3–4; థెస్సలోనికయులకు 4:7; తీతుకు 2:3–4; సిద్ధాంతము మరియు నిబంధనలు 38:24; 46:33; 82:14; 87:8; మోషే 7:18

## *మన చరిత్ర నుండి*

సహోదరీలు స్వచ్ఛముగా మరియు పరిశుద్ధముగా మారినప్పుడు, వారు ప్రపంచముపై గుర్తించదగిన ప్రభావమును కలిగియుంటారని నావూ యొక్క స్త్రీ ఉపశమన సమాజమును ఉద్దేశించి మాట్లాడుచూ, ప్రవక్త జోసఫ్ పరిశుద్ధత గురించి నొక్కిచెప్పారు. ఆయన ఇలా వివరించారు: "సాత్వీకము, ప్రేమ, శుద్ధత—ఈ విషయాలు మిమ్మల్ని ఉన్నతంగా చేస్తాయి. . . . ఈ సమాజము. . . రాణుల మధ్యలో వారిని ఆజ్ఞాపించుటకు శక్తిని కలిగియుండును. . . . భూమి మీద రాజులు మరియు రాణులు సీయోను వద్దకు వచ్చెదరు, మరియు వారి గౌరవములను చెల్లిస్తారు." తమ నిబంధనలను జీవించు ఉపశమన సమాజపు సహోదరీలు ఘనులైన జనుల యొక్క గౌరవమును పొందుట మాత్రమే కాదు, కాని "మీ విశేషావకాశముల మేరకు మీరు జీవించిన యెడల, "దూతలు మీ సహవాసులుగా ఉండుటనుండి ఆపబడలేరు,"[3] అని జోసఫ్ సహోదరీలకు వాగ్దానమిచ్చారు.

ఇతరులకు సేవ చేయుట మరియు రక్షించుటకు పనిచేయుటలో సహోదరీలు పాల్గొన్నప్పుడు, వారు వ్యక్తిగతంగా శుద్ధిచేయబడినవారవుతారు. ప్రవక్త యొక్క తల్లియైన లూసీ మాక్ స్మిత్, మంచి ఉపశమన సమాజము నెరవేర్చగలదానిని పంచుకున్నారు: "మనమందరము పరలోకములో కలిసి కూర్చొనులాగున మనము ఒకరినొకరు అప్యాయంగా ఆదరించుకోవాలి, ఒకరినొకరు కావలికాయాలి, ఒకరినొకరు ఓదార్చుకోవాలి మరియు ఉపదేశించుకోవాలి."[4]

**వివరణలు**


1. Eliza R. Snow, “An Address,” *Woman’s Exponent,* Sept. 15, 1873, 62.
2. జోసఫ్ స్మిత్, సంఘ చరిత్రలో, 4:570.
3. జోసఫ్ స్మిత్, సంఘ చరిత్రలో, 4:605, 606.
4. ఉపశమన సమాజములో, లూసీ మాక్ స్మిత్, నిముషాల పుస్తకము మార్చి. 1842, మార్చి.24 కొరకు దాఖలు, 1842, సంఘ చరిత్ర గ్రంథాలయము, 18–19.


## *నేనేమి చేయగలను?*

1. నేను కావలికాయు సహోదరీలు “ఉన్నతమైన లక్ష్యములను” పెంపొందించి, సాధించుటకు నేనేవిధంగా సహాయపడుచున్నాను?
2. నా జీవితము “శ్రేష్టమైనది, సుగుణమైనది, మరియు పరిశుద్ధమైనదిగా” చేయుటకు నేనేమి చేస్తున్నాను”?

మరింత సమాచారం కోసం www.reliefsociety.lds.org చూడుము.


© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. యు ఎస్ ఎ నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/10. అనువాద ఆమోదము: 6/10. Translation of *Visiting Teaching Message, August 2011*. దర్శించి బోధించు సందేశము, ఆగష్టు 2011యొక్క అనువాదము. Telugu. 09768 421